ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



తూర్పుగోదావరి

16+4

గురువారం 28 జూన్ 2018

# విద్యార్థులు వ్యవస్థాపకులుగా ఎదగాలి

## జేఎన్టీయూకే ఇన్‌చార్జి వీసీ రామకృష్ణారావు



ప్రతిభా అవార్డు అందిస్తున్న వీసీ

**జేఎన్టీయూకే, జూన్ 27:** విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి వ్యవస్థాపకులుగా ఎదగాలని జేఎన్టీయూకే ఇన్‌చార్జి వీసీ ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు తెలిపారు. 2016-17 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన ప్రతిభా అవార్డులను వర్సిటీలోని సెనేట్ హాల్లో ఇన్‌చార్జి వీసీ రామకృష్ణారావు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్సిటీలోని విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణపై దృష్టి సారించామన్నారు. విద్యార్థులను ఉద్యోగస్థులుగా కాకుండా వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దేందుకు పాఠ్యప్రణాళికలో సమూల మార్పులు తీసుకువచ్చామని తెలిపారు. ఉత్తమ ప్రతిభకనబరచిన 114మంది యూజీ, 76 మంది పీజీ విద్యార్థులకు ప్రతిభా అవార్డులను అందజేశారు. ప్రశంసాపత్రం, బంగారు పతకంతో పాటు రూ.20 వేలు అందించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ వీవీ సుబ్బారావు, ఓఎస్‌డీ కేవీ రమణ, డీపీపీ ప్రొఫెసర్ సీహెచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# సిద్ధాంత వ్యాసానికి పీహెచ్‌డీగా ఆమోదం

**జేఎన్టీయూకే, జూన్ 27:** పరిశీలకుల బృందం సిఫార్సుల మేరకు సంజితకుమార్‌దాస్ సిద్ధాంత వ్యాసానికి జేఎన్టీయూకే పీహెచ్‌డీగా ఆమోదముద్ర వేసినట్లు వర్సిటీ పీఆర్వో ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు తెలిపారు. ఈసీఈ విభాగంలో ఆయనకు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు లభించిందన్నారు. సంజితకుమార్‌దాస్ ఒడిసాలోని బిజూపట్నాయక్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ ఈసీఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు.